
మెగాస్టార్ చిరంజీవి
సినిమాకు కథ
మైటీ మెగాస్టార్
సినిమాకు ఎంపికైన 123 కథలు
చిరంజీవి
విజయార్కె
కుబేరాయనమః

# మెగాస్టార్ చిరంజీవి సినిమాకు కథ

## ఫ్రెండ్స్

### (సినిమా స్టోరీ సినాప్సిస్)

## మిస్టర్ & మిస్టర్

అగ్ని, అబ్రకదబ్ర, అక్కాచెల్లెళ్ల పిల్లలు. (చిరంజీవి ద్విపాత్రాభినయం) అన్నపూర్ణ పెద్ద మిల్ట్రీ ఆఫీసర్‌ని పెళ్ళి చేసుకుంటే, అనుపమ ఓ సాదాసీదా మెజీషియన్‌ని ప్రేమించి పెళ్ళి చేసుకుంటుంది. ఇది నచ్చని తండ్రి రంగనాథ్ చిన్న కూతుర్ని యింట్లో నుంచి వెళ్ళిపొమ్మంటాడు.

అన్నపూర్ణ, అనుపమ ఒకేరోజు, ఒకరు స్టార్ హాస్పిటల్‌లో, మరొకరు స్లమ్ ఏరియాలోని ఓ పూరిగుడిసెలో పండంటి మగబిడ్డలను ప్రసవిస్తారు. ఇద్దరూ ఒకేపోలికల్లో వుంటారు. వాళ్ళిదర్నీ ఫ్రెండ్స్‌లా తీర్చిదిద్దాలని అనుకుంటారు అక్కాచెల్లెళ్ళు. తరచూ అక్కాచెల్లెళ్ళూ కలుసుకుంటూ ఉంటారు. ఓరోజు రంగనాథ్ ఈ విషయం గమనించి, అనుపమను అసహ్యించుకుంటాడు. ఆస్తికోసమే అనుపమ మళ్ళా తన పెద్దకూతురికి దగ్గరవుతుందని అంటాడు. దాంతో అనుపమ భర్త ఈశ్వర్రావ్‌తో హైద్రాబాద్ వెళ్ళిపోతుంది.

పాతికేళ్ళ తర్వాత అన్నపూర్ణ కొడుకు అగ్ని మిల్ట్రీ ఆఫీసర్ అవుతాడు. ప్రధాని శాంతి-సామాన్య సాధన కోసం లాహోర్ (పాకిస్థాన్) బస్సులో బయల్దేరతారు. ఆ సమయంలో బస్సును పేల్చేయాలని పాకిస్థాన్ ఏజెంట్ క్యూ (రఘువరన్) పథకం వేస్తాడు. ఆ విషయాన్నీ కనిపెట్టిన ఇంటెలిజెన్సీ




# కొన్ని ముఖ్యమైన సీన్లు

**సీన్ నెం. 1 :**

రక్షణ శాఖకు చెందిన అధికారులు, మంత్రి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేస్తారు. శాంతి సామరస్యం కోసం వుద్దేశించిన ప్రధాని లాహోర్ పర్యటనలో, ప్రధాని బయల్దేరే బస్సును బ్లాస్ట్ చేయడానికి పాకిస్థాన్ ఏజెంట్ క్యూ (రఘువరన్) కుట్ర పన్నారని తెలిసి, ఆ కుట్రను భగ్నం చేయగలిగే వ్యక్తి మిలటరీ ఆఫీసర్ అగ్ని మాత్రమేనని, అతడ్ని రంగంలోకి దించాలని నిర్ణయించుకుంటారు.

**సీన్ నెం. 2 :**

రఘువరన్ ఓ బుట్టలోనుంచి భయంకరమైన విషసర్పాన్ని బయటకు తీసి దాని కోరలనుంచి విషం పిండి ఓ గ్లాసు పాలలో కలిపి తాగుతాడు. తర్వాత ఆ పామును తన చేతులతోనే చంపేస్తాడు. (అతడి మేనరిజమ్ అది. అతను ఏ పాము విషం తాగుతాడో ఆ పామును చంపేస్తాడు). అనుచరులను పిలిచి కొన్ని సూచనలు ఇస్తాడు.

# అబ్రకదబ్ర

దీనంగా, హీనంగా, ముష్టిముదనష్టంగా, బావురుకప్పలా నోరు తెరిచి, కళ్లు మిటకరిస్తూ తన ముందువున్న చాంతాడంత 'క్యూ'ని చూస్తూ ఏడ్వలేక, నవ్వలేక, కక్కాలేక, మింగనూ లేక లిబర్టీ స్టాచ్యూ అయిపోయేడు గోపాలం.

"రండి బాబు రండి, మోక్షసాధనకు, ఆరోగ్య రక్షణకూ నిమ్మకాయ తీర్థం పుచ్చుకోండి, మీకు తోచిన దక్షిణ సమర్పించుకోండి. ఇది నిమ్మకాయ బాబా మహత్యం..." అంటూ గులకరాళ్లు డబ్బాలో వేసి గులకరించే సౌండిస్తూ బావురుకప్ప కజిన్‌లా నోరు తెరిచి అరుస్తోంది లాజ్‌బంతి.

రోజూ ఉదయం పది నుంచి సాయంత్రం ఆరు వరకూ గోల్డెన్ హిల్స్ సెంటర్‌లో ఈ ప్రోగ్రామ్ వుండాల్సిందే! రాత్రి ఎనిమిది నుంచి అర్ధరాత్రి పన్నెండువరకూ టాంక్‌బండ్ దగ్గర స్పెషల్ షో వుంటుంది.

ఉమ్మిబాబాని, కాళ్ళతో తన్నే బాబాని, పిల్లల్ని పుట్టిస్తామని వళ్ళంతా తడిమే బాబాలను నమ్మే జనాలు అక్కడ పోగయ్యేరు.

గోపాలం శిలువేసిన ఏసులా నిలబడి వున్నాడు. లాజ్‌బంతి చేతిలో ఓ వెండిగ్లాసు, మరో చేతిలో అప్పడాల కర్ర. నోరు తెరిచేవున్న గోపాలం దీనంగా లాజ్‌బంతివైపు, జాలిగా తన ముందు వున్న 'క్యూ'వైపు చూస్తూ తనని తనే 'థూ నాయబ్బ జీవితం' అని తిట్టుకుంటున్నాడు.

'క్యూ'లో నిలబడ్డ ఓ శాల్తీ గోపాలం ముందుకు వచ్చాడు. మిసెస్ గోపాలం అయిన లాల్‌బంతి వెండి గ్లాసును ఆ శాల్తీ చేతికి యిచ్చి, భక్తితో కళ్ళు మూసుకొని 'జై నిమ్మకాయ బాబా' అని అనమంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Megastar+Chiranjeevi+Cinemaku+Katha](http://kinige.com/book/Megastar+Chiranjeevi+Cinemaku+Katha)**

* * *